అధ్యాయం – 16

## నియంత్రణ అంశాలు

బీమా నియంత్రణ ప్రాథమిక ఉద్దేశం పాలసీదారును సరక్షించడమే. భారతీయ ఒప్పంద చట్టం మరియు దేశంలోని ఇతర చట్టాలను బీమా సంస్థ మరియు బీమాదారుడు కట్టుబడి ఉండాలి. ప్రభుత్వం, బ్యాంకులను నియంత్రిచడానికి RBIని, పెట్టుబడుల మార్కెట్ ను నియంత్రిచడానికి SEBIని, బీమా సంస్థలను నియంత్రిచడానికి IRDAని ఏర్పాటు చేసింది.

బీమా ఏజెంట్లు బీమా కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తారు. బీమా సంస్థకు, పాలసీదరునికి మధ్య ప్రధాన అనుసంధాన కర్తగా ఉండాలి. పాలసీదారుని అవసరాలకు సరైన ఉత్పత్తులను సిఫారసు చేయడం, బీమా సంస్థ ప్రయోజనాలకు నష్టం కలుగకుండా చూడడం వారి భాద్యత.

ఏజెన్సీ అర్హత: 1) గ్రామీణ (5000 లోపు జనాభా) ప్రాంతాలలో 10వ తరగతి, పట్టణ (5000 పైన జనాభా) ప్రాంతాలలో 12వ తరగతి పాసైన వారు, 2) జీవిత బీమాకు 50 గంటల శిక్షణ, జీవిత బీమా మరియు సాధారణ బీమాకు కలిపి 75 గంటల శిక్షణ తీసుకోవాలి, 3) సంస్థ పెట్టే పరీక్ష పాస్ అవ్వాలి, 4) జీవిత బీమా ఏజెంట్ అదనంగా సాదారణ బీమా ఏజెన్సీ గానీ, వ్యవసాయ బీమా ఏజెన్సీ గానీ తీసుకోవాలనుకుంటే మాత్ర సంస్థనుండి NOC (అభ్యంతరాలు లేని పత్రం = No Objection Certificate) ని తీసుకోవాలి.

ఏజెంట్ నైతిక ప్రవర్తనా నియమావళి: 1) ఏజెంట్ గా పనిచేస్తున్న గుర్తింపును కలిగి ఉండాలి, కస్టమర్ అడిగినపుడు తన గుర్తింపును చూపించాలి, 2) బీమా ఉత్పత్తుల సమాచారాన్ని పూర్తిగా వివరించాలి, 3) పాలసీ చేసేటప్పుడు కస్టమర్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి, 5) కస్టమర్ అడిగితే, ఆ పాలసీద్వారా తాను పొందే కమీషన్ స్థాయిలను వెల్లడించాలి, 6) కస్టమర్ కు అదనపు ప్రయోజనాలను తాను సొంతంగా ఇవ్వరాదు, 7) కస్టమర్ యొక్క ప్రతికూల అలవాట్లు, తగినంత ఆదాయం లేకపోవడాన్ని "బీమా ఏజెంట్ రహస్య నివేదిక"లో వ్రాసి సంస్థ దృష్టికి తీసుకురావాలి. 8) పాలసీ కాలంలో మరియు పాలసీ క్లెయిమ్ సమయంలో కస్టమర్ లకు తన పూర్తి సేవలను అందించాలి.

01. క్రింది ప్రకటనల్లో ఏది సరైనదో చెప్పండి ?
   A) బీమా నియంత్రణ ప్రధానోద్దేశం బీమా కంపెనీలను రక్షించడమే
   B) బీమా నియంత్రణ ప్రధానోద్దేశం పాలసీదారులను కాపాడడమే
   C) బీమా నియంత్రణ ప్రధానోద్దేశం బీమాలో మధ్యవర్తులను కాపాడటమే
   D) బీమా నియంత్రణ ప్రధానోద్దేశం ప్రభుత్వాన్ని కాపాడటమే — B

02. క్రింది వాటిలో ఏ ప్రకటన సరైనదో చెప్పండి ?
   A) ఏజెంట్ లైసెన్సు ను పోగొట్టుకుంటే, డూప్లికేట్ లైసెన్స్ జారీ చేయబడదు. పునరుద్ధరణ సమయం వరకు ఏజెంట్ వేచి ఉండాలి. ఆ సమయంలో మరో కాపీ చేయబడుతుంది
   B) ఏజెంట్ లైసెన్సు ను పోగొట్టుకుంటే, అధారిటీ ఉచితంగా డూప్లికేట్ లైసెన్స్ ను జారీ చేయవచ్చు
   C) ఏజెంట్ లైసెన్సు ను పోగొట్టుకుంటే, అధారిటీ F.I.R. దాఖలు చేసి, 30 రోజులవరకు వేచి చూసిన తరువాతే డూప్లికేట్ లైసెన్స్ ను జారీ చేయవచ్చు
   D) ఏజెంట్ లైసెన్సు ను పోగొట్టుకుంటే, అధారిటీ రూ.50 తీసుకుని, డూప్లికేట్ లైసెన్స్ ను జారీ చేయవచ్చు — D

03. బీమా ఏజెంట్ అయ్యేందుకు దరఖాస్తుదారు ________ గంటల శిక్షణ పూర్తి చేయాలి.
   A) 50
   B) 100
   C) 35
   D) 25 — A

04. బీమా ఏజెంట్ __________ కు ప్రాతినిధ్యం వహిస్తారు.
   A) బీమా కంపెనీ
   B) ఉప-ఏజెంట్
   C) సహ్-ఏజెంట్
   D) బ్రోకర్ — A

05. బీమా ఏజెంట్ గా పని చేసేందుకు లైసెన్స్ ను ________ జారీ చేస్తుంది
   A) జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ
   B) ఇన్సురెన్స్ రెగులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ
   C) స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా
   D) తపాలా కార్యాలయం — B


-M.Chandrasekhar, Development Officer, LIC of India, GIDDALUR, Mobile: 98664 97149

06. ఏజెంట్ లైసెన్స్ ను ________ పునరుద్ధరించాల్సి ఉంటుంది.
 A) ప్రతీ ఏడాది
 B) 5 ఏళ్ల తరువాత
 C) 3 ఏళ్ళ తరువాత
 D) 15 ఏళ్ళ తరువాత C

07. ఏది సరైన ప్రకటన కాదో గుర్తించండి. బీమా ఏజెంట్ ________ చేయాలి.
 A) వినియోగదారు అడిగితే కమిషన్ ను చెప్పడం
 B) రిబేట్ మార్గంలో కమిషన్ ను వెల్లడించడం
 C) డిమాండ్ చేస్తే తన లైసెన్స్ ను వెల్లడించడం
 D) చార్జి చేయాల్సిన ప్రీమియంను గుర్తించండి B

08. బీమా ఏజెంట్ గా లేదా కాంపోజిట్ ఏజెంట్ గా పని చేసేందుకు లైసెన్స్ జారీ / పునరుద్ధరణ కోసం అథారిటీకి చెల్లించాల్సిన ఫీజు _____ రూపాయలు.
 A) 125
 B) 250
 C) 520
 D) 100 A

09. లైసెన్స్ ________ జరిగితే, అథారిటీ డూప్లికేట్ లైసెన్స్ ను జారీ చేయవచ్చు.
 A) పోగొట్టుకోవడం
 B) నాశనం కావడం
 C) పాడవడం
 D) పైన చూపినవన్నీ D

10. ఏజెంట్ నేరపూరిత తప్పుడు చర్యలకు పాల్పడిన కేసులో దోషిగా తేలితే, హోదా కలిగిన వ్యక్తి ______ చేస్తారు.
 A) లైసెన్స్ ను రద్దు చేస్తారు
 B) డూప్లికేట్ లైసెన్స్ ను జారీ చేస్తారు
 C) ప్రస్తుత లైసెన్స్ ను పునరుద్ధరిస్తారు
 D) ఏజెంట్ నుంచి కొంత ఫీజు తీసుకోవాలి A

11. బీమా ఏజెంట్ కోసం అవసరమైన కనీస అర్హత ________ ఉత్తీర్ణత.
 A) పట్టభద్రులు
 B) పదవ తరగతి
 C) పోస్ట్ గ్రాడ్యుయేట్లు
 D) ఏడవ తరగతి B

12. ఒక జీవిత బీమా కంపెనీ లేదా సాధారణ కంపెనీ లేదా రెండింటి తోనూ __________ వ్యవహరించాల్సి రావచ్చు.
 A) ఏజెంట్
 B) సర్వేయర్
 C) కాంపోజిట్ ఏజెంట్
 D) పైన పేర్కొన్నవేవీ కాదు C